# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :240 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శుక్రవారం 29-11-2024 | పేజీలు:4 వెల: 2.00


## రాంగోపాల్ వర్మ క్వాష్ పిటిషన్ వాయిదా

అమరావతి, నవంబర్ 28 ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై హైకోర్టులో విచారణ వచ్చే సోమవారానికి వాయిదా పడింది. ఏజీ వచ్చి వాదనలు వినిపిస్తారని, అందుకు సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరిన మీదట న్యాయమూర్తి విచారణను వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఆర్జీవీ తరఫు న్యాయవాదుల వాదనలు వినిపిస్తూ ఒకే అంశంపై పలుచోట్ల కేసులు పెడుతున్నారంటూ ఆరోపించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌పై ఫొటోలు మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టినందుకుగాను రాంగోపాల్ వర్మపై ఒంగోలు, విశాఖ, గుంటూరు జిల్లాలో కేసులు నమోదయ్యాయి. ఈ కేసులపై పోలీసులు రెండు సార్లు నోటీసులు అందించినా వర్మ విచారణకు హాజరు కాకపోవడంతో పోలీసులు హైదరాబాద్, తమిళనాడులో గాలింపులు ప్రారంభించారు. ఇప్పటికే నాలుగురోజులు కావస్తున్న ఆర్జీవీ జాడను పోలీసులు కనుగొనలేక పోతున్నారు. ఈ క్రమంలో హైకోర్టులో ఆర్జీవీ ముందస్తు బెయిల్ కోరుతూ పిటిషన్ వేయగా గత మంగళవారం కోర్టు విచారణ జరిపి వేసింది.

## బీజేపీకే సగం మంత్రిత్వ శాఖలు.. షిండేకు ఆ పదవి ఖరారు !



ముంబై:మహారాష్ట్ర ఎన్నికల్లో భారీ విజయం సాధించిన మహాయుతి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతోంది. సీఎం ఎంపిక, ప్రభుత్వ ఏర్పాటుపై చర్చించేందుకు మహాయుతి నేతలు ఏక్‌నాథ్ షిండే, దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్ గురువారం ఢిల్లీలో బీజేపీ అధిష్ఠానంతో సాయంత్రం 6 గంటలకు భేటీ కానున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సమావేశం ముగిసిన తర్వాత తదుపరి ముఖ్యమంత్రి ఎవరు అనే ప్రకటన వెలువడనున్నట్లు సమాచారం. ఇప్పటికే మహారాష్ట్ర కొత్త సీఎంగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ బాధ్యతలు చేపట్టనున్నట్లు స్పష్టమవుతోంది. నవంబర్ 30న లేదా డిసెంబర్ 1న మహారాష్ట్రలో కొత్త సర్కార్ కొలవుతీరే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.

బీజేపీకి 20 సీట్లు

అయితే ఈసారి ఇద్దరు డిప్యూటీ సీఎంలను నియమించనున్నట్లు తెలుస్తోంది. కేబినెట్‌లో సగం మంత్రి పదవులు బీజేపీ దక్కనున్నట్లు సమాచారం. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు మూడు కీలక మంత్రిత్వ శాఖలో పాటు 12 పదవులు వచ్చే ఛాన్స్ ఉన్నట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. షిండేకు డిప్యూటీ సీఎం ఆఫర్ ఇచ్చారని, అలాగే కీలక మంత్రిత్వ శాఖలు ఇచ్చేందుకు బీజేపీ హైకమాండ్ మొగ్గు చూపుతోందని తెలుస్తోంది. మరోవైపు ఆయనకు కేంద్ర కేబినెట్ బెర్త్ కూడా ఆఫర్ చేసినట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. షిండే అర్బన్, డెవలప్‌మెంట్ శాఖ అడుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయనకు ఈ పదవి వచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికి మహారాష్ట్ర కేబినెట్‌లో గరిష్ఠంగా 43 మంది మంత్రులను నియమించే ఛాన్స్ ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఇందులో 20కి పైగా మంత్రిత్వ శాఖలు బీజేపీకే వెళ్లనున్నాయని.. ఇప్పటికే కూటమి నేతల మధ్య అంగీకారం కూడా జరిగినట్లు తెలుస్తోంది. శివసేన (షిండే)కు 13, ఎన్సీపీ (అజిత్ పవార్)కు 9 శాఖలు ఇవ్వాలని హైకమాండ్ నిర్ణయించినట్లు సమాచారం. షిండే వర్గానికి అర్బన్ డెవలప్‌మెంట్‌తో పాటు ప్రజా పనులు అభివృద్ధి, జల వనరుల శాఖను ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

## ఫుడ్ పాయిజన్‌పై స్పందించిన సీఎం

హైదరాబాద్, నవంబర్ 28: విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అంచించాలని సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తరచూ స్కూళ్లు, గురుకులాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో ఆహార కల్తీకి బాధ్యులైనవారి వేటు వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల స్కూళ్లలో ఉన్న విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి



పౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ పాపం బీఆర్ఎస్ దే..

హైదరాబాద్,లగచర్ల ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. భూసేకరణపై ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన జిల్లా కలెక్టర్‌పై దాడికి పాల్పడడం జాతీయస్థాయిలో చర్చకు దారి తీసింది. ఇందులో బీఆర్ఎస్ కుట్ర ఉందని పోలీసులు తేల్చారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని ఏ1గా పేర్కొంటూ అరెస్ట్ చేశారు. అయితే, ఇదే తీరుగా నిర్మల్ నియోజకవర్గం దిలావర్‌పూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ, స్థానిక ప్రజలు రోడ్డెక్కారు.చాలా రోజులుగా ఈ నిరసనలు జరుగుతున్నా, రెండు రోజులుగా తీవ్రతరం అయ్యాయి. నిర్మల్ ఆర్డీవో కారుపై దాడికి ప్రయత్నించారు స్థానికులు. అలాగే, పోలీసులపైనా దాడులకు తెగబడ్డారు. అయితే, చేయాల్సిందంతా చేసి బీఆర్ఎస్ పార్టీ ప్రజలను ఉసిగొల్పేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుండడంపై కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమంటున్నారు. నిజానికి దిలావర్‌పూర్‌లో తిరగబడింది బీఆర్ఎస్‌పైనే అంటూ కౌంటర్ ఇస్తున్నారు. ఇంతకీ, అసలేం జరిగింది.

కేసీఆర్ ప్రభుత్వంలో అనుమతులు

నిర్మల్ జిల్లాలో ఉంటుంది దిలావర్‌పూర్. గోదావరి నదిపై ఉన్న శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్ట్‌కు కూతవేటు దూరంలో ఉంటుంది. ప్రాజెక్ట్ ఎగువన ఉండే దిలావర్‌పూర్, గుండంపల్లి మధ్యలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు బీఆర్ఎస్ హయాంలో 2022 ఏప్రిల్‌లో మంజూరు చేసుకుంటే 2023 ఏప్రిల్‌లో అనుమతులు వచ్చాయి. దీన్ని విత్తనాల ఫ్యాక్టరీగా ప్రచారం చేసి భూసేకరణ చేశారన్న ఆరోపణలున్నాయి. ఆ సమయంలో 4 గ్రామాల ప్రజల నుంచి 60 ఎకరాల దాకా భూములు తీసుకున్నారు. ఈ ల్యాండ్ పూలింగ్ అంతా భయపెట్టి, తక్కువ ధరకు తీసుకున్నారన్న విమర్శలు ఉన్నాయి. దీని వెనుక అప్పటి మంత్రి కీలకంగా వ్యవహరించారని, అన్నీ దగ్గరుండి అనుమతులు వచ్చేలా చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భూములు ఇవ్వని వారిని భయపెట్టడం, అరెస్టులు చేయడం వంటివి జరిగాయని బాధితులు చెబుతుంటారు.

ప్రభుత్వం మారడంతో న్యాయం కోసం ప్రజల పోరాటం

పదేళ్లు పాలించిన కేసీఆర్‌ను ఇక చాలు అంటూ 2023 ఎన్నికల్లో ప్రజలు ఓడించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. దీంతో ప్రజల్లో ధైర్యం పెరిగింది. ఇథనాల్ ఫ్యాక్టరీ తమ భూముల్లో వద్దంటూ నిరసనకు దిగారు ప్రజలు. చాలా రోజులుగా నాలుగు గ్రామాల ప్రజలు ఏకమై, ఇథనాల్ పరిశ్రమ వద్దంటూ ధర్నాలు చేస్తున్నారు. రద్దు చేసేంతవరకు తమ పోరాటం ఆగదని ప్రతిన బూనారు.ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో తమ పంట పొలాలతో పాటు పర్యావరణం సైతం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో అధికారులు వారితో చర్చలు జరిపేందుకు ప్రయత్నించారు. నిర్మల్ ఆర్డీవో గ్రామానికి వెళ్లగా కొందరు రెచ్చిపోయారు. కారుపై దాడికి ప్రయత్నించారు. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. వారిపై కూడా దాడికి పాల్పడడంతో టెన్షన్ వాతావరణం ఏర్పడింది.

ప్రభుత్వ సానుకూల ప్రకటన

ప్రజల నిరసనలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించింది. ఇథనాల్ ఫ్యాక్టరీపై పునరాలోచిస్తామని ప్రకటించింది. గ్రామస్తులపై జిల్లా కలెక్టర్ అభిలాష మాట్లాడారు. ఫ్యాక్టరీ పనులు నిలిపివేస్తున్నట్టు ఆదేశాలు జారీ చేశారు. దీనిపై నివేదికను ప్రభుత్వానికి పంపుతున్నట్టు చెప్పారు.

కంపెనీకి డైరెక్టర్‌గా బీఆర్ఎస్ నేత తలసాని సాయి కిరణ్





వివాదాస్పదమైన ఈ ఇథనాల్ కంపెనీకి సంబంధించి సంచలన వాస్తవాలు బయటపడుతున్నాయి. గతంలో ఫ్యాక్టరీకి అనుమతులు పొందింది పీఎంకే డిస్టిలేషన్స్ లిమిటెడ్. ఈ కంపెనీకి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుమారుడు తలసాని సాయి కిరణ్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. అనుమతులు పొందే సమయంలో ఆయన డైరెక్టర్‌గా ఉన్నారు. ఆయనతోపాటు టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ కూడా డైరెక్టర్‌గా ఉన్నారు. రూ. 222.80 కోట్ల వ్యయంతో నిర్మల్ జిల్లాలో ఫ్యాక్టరీ ఏర్పాటుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. అయితే, ఏ పరిశ్రమో చెప్పకుండా భూములు తీసుకున్నారనేది రైతుల వాదన. ఈ ఫ్యాక్టరీ వల్ల ఎస్ఆర్ఎస్పీ బ్యాక్ వాటర్ కలుషితం అవుతుందని పర్యావరణవేత్తలు కూడా చెబుతున్నారు. నారాయణ పేట జిల్లాలో ఇలాగే ఇథనాల్ ఫ్యాక్టరీ అని చెప్పకుండా పండ్ల రసాల ఫ్యాక్టరీ ఏర్పాటు చేశారు. తర్వాత ఇథనాల్ ఉత్పత్తి మొదలుపెట్టారు. దీని వల్ల విష రసాయనాలు మన్నె వాగులో కలిశాయి. వాగు కులషితమైంది. ఆ నీళ్లు తాగిన పశువులు, వన్యప్రాణులు చనిపోయాయి. ఇథనాల్ వల్ల మానవాళికి ముప్పు. శరీరాన్ని నియంత్రించే మెదడు పని తీరుపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

రైతుల ధర్నాపై గులాబీ రాజకీయం

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఏదో ఒక రకంగా బద్నాం చేయాలనేది బీఆర్ఎస్ ప్లాన్‌గా కనిపిస్తోందని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. లగచర్ల ఘటనలో చేయాల్సిందంతా చేసి, ఇప్పుడు ఇథనాల్ ఫ్యాక్టరీ అంశంలోనూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తోందని ఫైరవుతున్నారు. ఇవ్వాల్సిన అనుమతులన్నీ ఇచ్చి, గులాబీ నేతలకు లబ్ధి చేకూరేలా చేసి, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై జనం తిరగబడుతున్నారు అంటూ కుట్రలు చేయడం కరెక్ట్ కాదంటున్నారు.ఇదే సమయంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన ట్వీట్‌పై మండిపడుతున్నారు. గతంలో బీఎస్పీలో ఉన్నప్పుడు ఇథనాల్ ఫ్యాక్టరీలకు వ్యతిరేకంగా, కేసీఆర్, కేటీఆర్, కవిత ఫాంహౌస్‌లలో ఏర్పాటు చేయాలని తిట్టిన ఆయన ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడడం ఏంటని నిలదీస్తున్నారు. దీనిపై సామ రామ్మోహన్ మాట్లాడుతూ, బీఆర్ఎస్‌లో చేరి అబద్ధాల ప్రవీణ్‌గా మారారని, నిర్మల్‌లో ఇథనాల్ ఫ్యాక్టరీకి అనుమతులు ఇచ్చింది బీఆర్ఎస్ కాదా అని నిలదీశారు. ఇథనాల్ ఫ్యాక్టరీ పెడుతున్నది బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ కుటుంబానికి చెందిన పీఎంకే డిస్టిలేషన్స్ కంపెనీ అని, వాస్తవాలు మరచిపోయి, ఫాంహౌస్ నుండి వచ్చిన అసత్యాలను ట్వీట్ చేస్తూ రోజురోజుకూ దిగజారిపోవద్దని హితవు పలికారు.

## ఇథనాల్ కంపెనీకి నా కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదు




హైదరాబాద్, నవంబర్ 28 : నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ప్రతిపాదించిన ఇథనాల్ కంపెనీకి, తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తమకు వాటాలున్నాయని మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షుడు అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు వాటాలున్నాయని నిరూపిస్తే వాళ్లకే రాసిస్తానని చెప్పారు. ఇథనాల్ కంపెనీ వద్దని అక్కడి గ్రామస్తులు ధర్నాలు చేస్తున్నారని, దానిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాజమండ్రి దగ్గర ఒక డిస్టిలరీస్ కంపెనీలో 8 మంది డైరెక్టర్లలో ఒకరిగా నా కుమారుడు ఉన్నారని, 2016లోనే దానికి రాజీనామా చేశాడన్నారు. అదే ఏడాది ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఏపీలో ఒప్పందం కుదిరిందని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నారని తెలిపారు. పాత పేపర్ పట్టుకుని తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇథనాల్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. దానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వమే అనుమతి ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమన్నారు. లగచర్లలో కేటీఆర్ కుట్ర చేశారని ప్రభుత్వం ఆరోపణలు చేసిందన్నారు. రాష్ట్రంలో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయిందని, రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో వున్నారని చెప్పారు. శుక్రవారం అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ నిర్వహిస్తామని తలసాని చెప్పారు. రేపు ఉదయం నిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు బసవతారకం కేన్సర్ హాస్పిటల్ నుంచి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ దీక్షా దివస్ నిర్వహిస్తామని వెల్లడించారు. వేల మంది గులాబీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.

## వయనాడ్ ఎంపీగా ప్రియాంకగాంధీ ప్రమాణస్వీకారం

ముంబై, నవంబర్ 28: కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వయనాడ్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ప్రియాంక తన తల్లి, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ, సోదరుడు, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి పార్లమెంట్‌కు చేరుకున్నారు. లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ఆమెతో ప్రమాణం చేయించారు. పోడియం వద్దకు వెళ్లిన ప్రియాంక.. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు. తొలిసారి లోక్‌సభలో అడుగుపెట్టిన ప్రియాంక.. చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సోనియా, రాహుల్‌తోపాటు.. ప్రియాంక పిల్లలు రైహాన్ వాద్రా, మిరయా వాద్రా కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన తల్లికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి



జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు.

## ఫుడ్ పాయిజన్ వెనక కుట్ర ఉంది.. మంత్రి సీతక్క సంచలన కామెంట్..



హైదరాబాద్,ఫుడ్ పాయిజన్ వెనుక కుట్ర ఉందని మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ ఘటనలు రాజకీయ రగడకు దారితీసింది.తాజాగా ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయంపై సీతక్క స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫుడ్ పాయిజన్ వెనుక కుట్ర ఉందని తెలిపారు. కుట్ర వెనక ఎవరున్నారు అనేది బయట పెడతామని అన్నారు. కుట్ర దారులు వెనక అధికారులు ఉంటే.. ఉద్యోగాలు తీసేస్తాం అని హెచ్చరించారు. ఇందులో రాజకీయ పార్టీ కుట్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు.

ఆ.. పరిశ్రమకు అనుమతి ఇచ్చింది బీఆర్ఎస్– సీతక్క ఆగ్రహం..

ఇక దిలావర్‌పూర్ లో పరిశ్రమ ఘటనపై మంత్రి మాట్లాడుతూ.. దిలావర్‌పూర్ లో పరిశ్రమకు అనుమతి ఇచ్చింది బీఆర్ఎస్ అని అన్నారు. 2023 లోనే అనుమతి ఇచ్చారని మంత్రి స్పష్టం చేశారు. ఇథనాల్ కంపనీకి అనుమతి ఇచ్చింది బీఆర్ఎస్–బీజేపీ అన్నారు. ప్రజల అభిప్రాయాలు కూడా తీసుకోకుండా అనుమతి ఇచ్చింది కేటీఆర్ అన్నారు. నిశీగ్గుగా మాపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇథనాల్ కంపెనీలో డైరెక్టర్లుగా మాజీ మంత్రి తలసాని కుమారుడు తలసాని సాయి ఉన్నాడని తెలిపారు. ఎక్కడెక్కడో తిరుగుడు ఎందుకు కేటీఆర్.. దిలావర్‌పూర్ పోదాం రండి అని అన్నారు. చిల్లర రాజకీయాలు ఆవసరమా..? కేటీఆర్ అని మండిపడ్డారు. డ్రామాలు ఆడటం మానుకోవాలని సూచించారు. విచ్చల విడిగా గ్రామ సభలు లేకుండా అనుమతి ఎలా ఇచ్చారని కేటీఆర్ పై మండిపడ్డారు. తలసాని వియ్యకుండు మరో భాగస్వామి అన్నారు. మీ తప్పులు కప్పిపుచ్చుకుని మాపై నిందలు మోపడం కరెక్ట్ కాదన్నారు. కేటీఆర్..నీకు చిత్తశుద్ధి అంటే దిలావర్‌పూర్‌కి రా..? అని సవాల్ విసిరారు. కడప వాళ్లకు కంపనీకి ఇచ్చింది కేటీఆర్ అని సీతక్క తెలిపారు. అన్నీ వివరాలు బయట పెడతామన్నారు. కేటీఆర్‌కు నీతి.. రీతి..జాతీ ఉంటే కంపనీకి అనుమతి ఇచ్చింది నువ్వే అని ఒప్పుకోవాలని అన్నారు.

## ఫుల్ మెజారిటీ వచ్చినా ఎందుకు సీఎంను ఎంపిక చేయడం లేదు



ముంబై, నవంబర్ 28: మహారాష్ట్రలో ఎన్నికల ఫలితాలు విడుదలై రోజులు గడుస్తున్నా, మహాయుతి కూటమి ఫుల్ మెజారిటీ సాధించినా ఇంకా ముఖ్యమంత్రిని ఎందుకు ఎంపిక చేయడం లేదని ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన ఎంపీ సంజయ్ రౌత్ ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఇతర కూటమి నేతలు తమ ముఖ్యమంత్రిని ఎందుకు ఎంపిక చేయలేదని రౌత్ నిలదీశారు. అదేవిధంగా మహారాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై కూడా సంజయ్ రౌత్ మండిపడ్డారు. శివసేన పేరుతో ఏక్‌నాథ్ షిండే బాలాసాహెబ్ పేరును రాజీకీయాలకు వాడుకుంటున్నారని, కానీ ఆయన పార్టీకి సంబంధించిన నిర్ణయాలు మాత్రం ఢిల్లీలో జరుగుతున్నాయని విమర్శించారు. బాలాసాహెబ్ పేరుతో నిర్ణయాలు జరగాల్సింది ఢిల్లీలో కాదని, ముంబైలో అని అన్నారు.

## సంపాదకీయం

శుక్రవారం 29-11-2024

# పేదల కోణం లోపించిన గ్రాబింగ్ చట్టం

భూ దురాక్రమణ (నిషేధం) చట్టం-2024 ఉభయ సభల్లో ఆమోదం పొందింది. శాసనసభలో ఉన్న ఒక్క ప్రతిపక్ష పార్టీ వైసిపి సభకు వెళ్లనందున అక్కడ ఎలాంటి అభ్యంతరాలకు, సలహాలకు ఆస్కారం లేదు. శాసన మండలిలో వైఎస్ఆర్ సభ్యులు చేసిన సూచనలను టిడిపి కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ చట్టం పేదలపై పాలకులు ఎక్కుపెట్టిన బ్రహ్మాస్త్రం వలే ఉండబోతుంది అంటూ పేదలు, ప్రజాసంఘాలు వెలిబుచ్చుతున్న భయాందోళనలను కూటమి సర్కారు నివృత్తి చేయలేదు. పేదలకు అన్యాయం తలపెడుతున్న సందేహిస్తున్న క్లాజులను తొలగించాలన్న డిమాండ్‌ను తిరస్కరించింది. సెలెక్టు కమిటీకి బిల్లు పంపాలన్న సిఫారసు చేయలేదు. కేంద్ర చట్టాలతో ముడిపడి ఉన్నందున రాష్ట్ర ఉభయ సభల్లో బిల్లు ఆమోదమయ్యాక, గవర్నర్ నుంచి రాష్ట్రపతి పరిశీలన, ఆమోదం కోసం వెళ్తుంది. పైన బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక, అది టిడిపికి ఆధారపడి ఉంది కనుక, ఇటువంటి చట్టం గుజరాత్, ఇతర బిజెపి పాలిత రాష్ట్రాల్లో తెచ్చినందున, సులువుగానే రాష్ట్రపతి వద్ద క్లియర్ అవుతుంది. అయితే, అసెంబ్లీలో టిడిపి కూటమి ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లులో దాన్ని ఎందుకు తీసుకురావాల్సి వచ్చిందో పేర్కొన్న 'ఉద్దేశాలు-కారణాలు'ను పరిశీలించినట్లయితే, రాష్ట్రంలో వేగవంతంగా జరుగుతున్న పట్టణీకరణ, వ్యాపారీకరణలు ప్రభుత్వ, ప్రైవేటు భూముల దురాక్రమణలకు ఉత్ప్రేరకాలుగా ఉన్నాయని, రాష్ట్రంలో ఇటీవలి కాలంలో చోటు చేసుకుంటున్న భూకబ్జాలు, సంబంధిత పరిణామాల వలన అన్ని వర్గాలూ ఇబ్బందులు పడుతున్నాయని, వాటిని అరికట్టడానికి చట్టం తెస్తున్నామని తెలిపారు. ఎ.పి. భూ దురాక్రమణ (నిషేధం) చట్టం-1982 కంటే గట్టి చట్టం తెస్తున్నందున, ఇప్పటి వరకు ఉనికిలో ఉన్న ఆ చట్టాన్ని రద్దు చేస్తున్నామన్నారు. పాత చట్టానికి, కొత్త చట్టానికి మధ్య పెద్దగా వ్యత్యాసం లేదు. '1982' యాక్ట్ అప్పటి ఉమ్మడి ఎ.పి.లోని అర్బన్ ప్రాంతాలకు పరిమితంకాగా, '2024' బిల్లులో రూరల్, అర్బన్ సహా రాష్ట్రం మొత్తానికి వర్తిస్తుంది. అప్పుడూ ఇప్పుడూ ల్యాండ్ గ్రాబర్ అనే దానికి నిర్వచనం మక్కికి మక్కి దించారు. ప్రభుత్వ, ఎండోమెంట్, వక్ఫ్, చారిటబుల్, ప్రైవేటు భూముల ఆక్రమణలను నేరాలుగా పరిగణించి శిక్షిస్తామన్నారు. పాత చట్టంలో భూముల కబ్జాకు పాల్పడిన వారిపై అభియోగం రుజువైతే ఆరు నెలలకు తక్కువ కాకుండా జైలు శిక్ష అన్నారు. జైలు శిక్షను ఐదేళ్ల వరకు వేయొచ్చు. ఐదు వేల రూపాయల జరిమానా కూడా అన్నారు. కొత్తగా తీసుకొచ్చిన బిల్లులో పదేళ్లకు తక్కువ కాకుండా జైలు శిక్ష అన్నారు. పద్నాలుగేళ్ల వరకు జైలు శిక్ష విస్తరించవచ్చు అన్నారు. కబ్జాకు గురైన ఆస్తి మార్కెట్ విలువను జరిమానాగా వేస్తారు. ప్రత్యేక కోర్టులు అప్పుడూ ఇప్పుడూ ఉన్నాయి. ఆ కోర్టులను ఏర్పాటు చేసే, జడ్జిలను నియమించే అధికారం, రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి దఖలు పర్చారు. సర్కారు ఎప్పుడైనా ఆ పని చేయొచ్చు. 1982 జూన్‌లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. తదుపరి ఆగస్టులో అసెంబ్లీలో బిల్లు పెట్టింది. 1982 ఆగస్టు 10న ఆ బిల్లుపై శాసనసభలో చర్చ సందర్భంగా సిపిఎం అగ్ర నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య మాట్లాడుతూ ఎప్పుడు పడితే అప్పుడు కోర్టులను, జడ్జీలను ఏర్పాటు చేసే, రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి దఖలు పర్చడాన్ని వ్యతిరేకించారు. ఒక వేళ ప్రభుత్వంలో ఉన్న వారిపైనే భూకబ్జా అభియోగాలు వస్తే, శిక్షల దాకా వెళితే సదరు కోర్టులను, జడ్జిల నియామకాలను బతకనిస్తారా, ఆ గ్యారంటీ బిల్లులో లేదని నిలదీశారు. రద్దు చేసిన చట్టంలో ఏముందో, కొత్తగా తెచ్చిన చట్టంలోనూ అదే ఉంది. ఇక్కడే ప్రభుత్వ నైజం అర్థమవుతుంది. నాలుగున్నర దశాబ్దాలలో పరిస్థితుల్లో మార్పొచ్చింది. అధికారంలో ఉన్న వారు భూకబ్జాలకు పాల్పడి శిక్షలు పడే దాకా వస్తే, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి స్పెషల్ కోర్టులను, జడ్జిలను రద్దు చేయిస్తారు. చట్టంలో పొందుపర్చిన ఈ లొసుగు ముందు ల్యాండ్ గ్రాబ్ ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి, డిఎస్‌పి స్థాయికి తక్కువ కాకుండా అధికారితో దర్యాప్తు చేయించాలి, ఆర్నెల్లలో విచారణ పూర్తి కావాలి అనేవి చాలా చాలా చిన్నవి.

మతలబు ఇదే

బిల్లులో పేర్కొన్న శిక్షల విషయానికొస్తే జైలు శిక్ష, జరిమానా అన్నారు. కబ్జాకు పాల్పడిన ఆస్తి మార్కెట్ విలువను గ్రాబర్ నుంచి వసూలు చేస్తామంటున్నారు. ఇక్కడ మార్కెట్ విలువంటే రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ఉండే బుక్ వాల్యూనా లేదంటే బహిరంగ మార్కెట్‌లో క్రయవిక్రయాల రేటా అనేదానిపై స్పష్టత ఇవ్వలేదు. ఒకవేళ బుక్ వాల్యూనే అయితే గ్రాబర్‌కే లాభం. గ్రాబింగ్ చట్టబద్ధమైపోతుంది. అందుకే కబ్జా చేసిన ఆస్తిని ప్రభుత్వం జప్తు చేస్తే కబ్జాదారులకు సరైన శిక్ష అవుతుంది. జైలు శిక్ష, జరిమానాతో పాటు ఆస్తి జప్తు కూడా చట్టంలో ఉండాలి. బిల్లులో ఆ అంశం లేదు. అందువల్లనే కొత్త చట్టం ఆర్థికంగా, రాజకీయంగా బలవంతులైన పెద్ద వాళ్లకు, కార్పొరేట్లకు చుట్టం అవుతుందని సందేహించాల్సి వస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తుల భూములను ఆక్రమించుకున్నవారు ల్యాండ్ గ్రాబర్ల కిందకు వస్తారని బిల్లు చెబుతోంది. ఇళ్లు లేని పేదలు ప్రభుత్వ భూముల్లో వంద యాభై గజాల్లో నివాసాలు ఏర్పరుచుకుంటే చట్ట ప్రకారం ల్యాండ్ గ్రాబర్ అయిపోతారు. ఇళ్లు వేసుకోమని పేదలను ప్రోత్సహించిన వారు కూడా నేరస్తులవుతారు. ప్రభుత్వ, ఎండోమెంట్, వక్ఫ్ భూములను ఎకరమో, రెండెకరాలో సాగు చేసుకుంటున్న పేదలు భూ దురాక్రమణ దారులై శిక్షలకు గురవుతారు. కొంత మంది పెద్దలు ప్రభుత్వ భూములను ఆక్రమించి ప్లాట్లు వేసి దర్జాగా అమ్ముకుంటున్నారు. చౌకగా వస్తుందన్న ఆశతో సామాన్యులు కొంటున్నారు. ఎవరు ప్రస్తుతం పొజిషన్‌లో ఉన్నారో వారు గ్రాబర్ అయిపోతారు తప్ప అక్రమంగా భూములను ఆక్రమించి అమ్మిన అసలు వ్యక్తి తప్పించుకుంటారు. ఒక వేళ భూ దురాక్రమణ ఆరోపణలొచ్చినా వ్యవస్థలను మేనేజ్ చేసే పలుకుబడి అటువంటి పెద్దలకు ఎలాగూ ఉంటుంది. అపరాధులయ్యేది పేదలు, చిన్నవాళ్లే. అందుకే పేదలకు, చిన్న చిన్న వారికి కొంత వరకు మినహాయింపులుండాలి. ప్రభుత్వ అభ్యంతరాల్లేని నివాసాలకు ప్రభుత్వం కొంత విస్తీర్ణ పరిమితి పెట్టి పట్టాలిస్తోంది. అనధికారిక బిల్డింగ్‌లను రెగ్యులరైజ్ చేస్తోంది. అలాగే చట్టంలో పొందుపర్చాలి. పెద్దలను పట్టుకొని కఠినంగా శిక్షించాలి. అటువంటి సదుద్దేశం బిల్లులో కనిపించదు. పాత చట్టం ఉన్నా ఆచరణలో పేదలకు, సామాన్యులకు నష్టం జరిగింది. అర్బన్ ప్రాంతాల్లో యథేచ్ఛగా పెద్దల ఆక్రమణలు సాగిపోయిన అనుభవం ఉండనే ఉంది. రియల్ ఎస్టేట్ మాఫియా కబ్జాలు, వీరంగాలు రోజూ చూస్తున్నవే. ఆ కారణంగానే 2024- ల్యాండ్ గ్రాబింగ్ చట్టంపై పేదల్లో, ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

అసైన్డ్‌లో జరుగుతున్నదేంటి?

1977- అసైన్డ్ ల్యాండ్ చట్ట సవరణల సమయంలోనూ ఎస్‌సి, ఎస్‌టి, పేదలు నష్టపోతారన్న భయాలు వ్యక్తమయ్యాయి. ఆచరణలో నిజం అయ్యాయి కూడా. 1977-చట్ట ప్రకారం అసైన్డ్ భూములు అమ్మడం, కొనడం నిషిద్ధం.

# దేశప్రతిష్ఠకు మతకలహాల మచ్చ



న్యూఢిల్లీ,మత సామరస్యానికి ప్రతీకగా నిలిచి పొరుగు దేశాలు గౌరవ మన్ననలను పొందుతున్న మన దేశంలో ఆడపాదడపా చోటు చేసుకుంటున్న మత కలహాలు దేశఔన్నత్యాన్ని, ప్రతిష్ఠను మంటగలుపుతున్నాయి. బాబ్రీ మసీదు కూల్చివేత అనంతరం ఏళ్లతరబడి కొనసాగిన రామజన్మభూమి వివాదంపై సర్వోన్నత న్యాయస్థానం ఉభయతారకమైన పరిష్కారాన్ని చూపి, రెండు ప్రధాన మతాల మధ్య రావణకాష్టంలా రగులుతున్న కలహానికి చరమాంకం పలికింది. దరిమిలా, గత జనవరిలో అంగరంగ వైభవంగా అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం కూడా జరిగింది.అయితే, అంతకుముందే మొదలైన జ్ఞానవాపి మసీదు వివాదం ఇప్పటికీ కొలిక్కి రాకపోగా, తాజాగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సంభల్ పట్టణం మరో మతవివాదానికి కేంద్ర బిందువుగా మారింది. ఈ ఊళ్లోని షాహి జామ మసీదు ఉన్నచోట ఒక్కసారిగా హరిహర మందిరం ఉండేదని, మొగలాయి చక్రవర్తి బాబర్ ఈయాన్ని కూల్చివేసి, మసీదు నిర్మించారంటూ దాఖలైన ఫిర్యాదును పురస్కరించుకుని స్థానిక కోర్టులో సర్వే చేయాల్సి వచ్చింది. కోర్టు పర్యవేక్షణలో సర్వేకు వెళ్లిన అధికారుల బృందాన్ని స్థానికులు అడ్డుకోవడంతో అల్లర్లు చెలరేగి నలుగురు వ్యక్తులు అసువులు బాశారు. పోలీసు కాల్పుల్లోనే వారు చనిపోయారని స్థానికులు చెబుతుండగా, తాము ప్రాణాలు తీయగలిగే ఆయుధాలను వాడనే లేదని పోలీసులు నమ్మబలుకుతున్నారు. ఈ అల్లర్ల కారణంగా మీరట్‌కు సమీపంలో ఉండే ఈ జిల్లా కేంద్రం ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. రాజకీయ ప్రయోజనాలను ఆశించి రాష్ట్రప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా మత కలహాలను రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తోందంటూ విపక్షాలు మండిపడుతుండగా, తాజా వివాదంలో తమ ప్రమేయం లేదంటూ ప్రభుత్వంలోని పెద్దలు చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారు.అయితే, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే తరచూ మత కలహాలు తలెత్తడంతో కొట్టిపారేయలేం. గత ఆరేడేళ్లలో వారణాసి కాశీ విశ్వేశ్వరాలయం, జ్ఞానవాపి మసీదు, తాజాగా సంభాళ మసీదు వివాదం తలెత్తుతున్న సంగతి తెలిసిందే. సంభాల్‌లో పరిస్థితి సద్దుమణగకముందే ఇటా నగరంలో కలహాలు రాజుకోవడం ఆందోళన కలిగిస్తోంది. వక్ఫ్ బోర్డుకు చెందిన స్థలంగా ఎంపిక చేసినచోట నిర్మాణాన్ని ఒక వర్గంవారు అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో ఇటలీలో అల్లర్లు మొదలైనట్లు చెబుతున్నారు. 1947 ఆగస్టు 15 నాటికి ఉన్న ప్రార్థనా స్థలాలను యథాతథంగా ఉంచాలని, వాటి భౌతిక స్థితిలో ఎలాంటి మార్పు చేయకూడదని బాబ్రీ మసీదు కూల్చివేతకు ఏడాది ముందు రూపుదాల్చిన ప్రార్థన స్థలాల చట్టం- 1991 విస్పష్టంగా చెబుతోంది. అయినప్పటికీ మసీదులు ఒకప్పటి హిందూ దేవాలయాలేనంటూ అడపాదడపా పిటిషన్లు దాఖలు చేయబడ్డాయి, వాటిని కోర్టులు స్వీకరించి విచారణ చేపట్టడం జరుగుతూనే ఉంది.దీనికి ఆయా కోర్టులు తమదైన రీతిలో భాష్యం చెబుతూండటం. ఉదాహరణకు.. ఆయా ప్రార్థనా మందిరాల మత స్వభావాన్ని నిర్ణయించడాన్ని ప్రార్థనాస్థలాల చట్టం నిషేధించలేదని, ఆ స్థలంలో మత స్వభావాన్ని సాక్ష్యాధారాల ఆధారంగా నిర్ణయించవలసి ఉందని జ్ఞానవాపి కేసులో విచారణ జరుపుతున్న అలహాబాద్ హైకోర్టు గత ఏడాది డిసెంబర్‌లో ఉంది. విచిత్రమేమంటే, తాజా వివాదానికి కేంద్ర బిందువుగా మారిన షాహి జామ మసీదు ప్రాచీన కట్టడాల పరిరక్షణ చట్టం -1904 పరిధిలో ఉన్న నిర్మాణం కావడం లేదు. ప్రార్థనా స్థలాల చట్టంలో లొసుగులు వెతికి, వాటిని ఆసరా చేసుకుని వివాదాలతో చలి కాచుకోవాలనుకునే దుండగుల ఆగడాలను అడ్డుకోవడం సర్వోన్నత న్యాయస్థానం వల్లనే సాధ్యమవుతుంది. ఈ చట్టంలోని సెక్షన్లను సవాలు చేస్తూ పలు కేసులు దాఖలైన నేపథ్యంలో సుప్రీంకోర్టు పూనుకుని లోటుపాట్లు లేని విధంగా పటిష్ఠంగా చట్టాన్ని రూపొందించే విషయంలో ప్రభుత్వానికి మార్గదర్శకత్వం అవసరం.ఈ సందర్భంగా ప్రతి మసీదులోనూ శివలింగాన్ని వెతకవలసిన అవసరం ఏముందంటూ గతంలో ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు.. ఉద్దేశపూర్వకంగా మతకల్లోలాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే వారికి చెంపపెట్టు అనడంలో సందేహం లేదు. భిన్నమతాలు, విభిన్న సంస్కృతులతో అలరిస్తూ ప్రపంచ దేశాలకు తలమానికంగా నిలుస్తున్న భారతావని ప్రతిష్ఠను దిగజార్చుకునే మతశక్తులపై ప్రభుత్వాలు నిష్పాక్షికంగా ఉక్కుపాదం మోపాలి. రాజకీయ ఎజెండాతో మత కలహాలను రెచ్చగొట్టేవారి ప్రయోజనాలు నెరవేరకుండా ఉండాలంటే అన్ని మతాలవారూ సంయమనం పాటించి, సోదరభావంతో మెలగడమొక్కటే పరిష్కారం.

# మహిళలపై హింస హక్కుల ఉల్లంఘనే

న్యూఢిల్లీ,ప్రతి సంవత్సరం నవంబర్ 25 నుండి డిసెంబర్ 10 వరకు అంటే ప్రపంచ మానవ హక్కుల దినం వరకు, 16 రోజుల పాటు మహిళలపై వివిధ రూపాల్లో జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా, భారతదేశంతో సహా, ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో పెద్ద ఎత్తున ప్రచారం, కార్యాచరణ కార్యక్రమాలు జరుగుతాయి. ఎందుకు నవంబర్ 25వ తేదీని స్త్రీలపై హింసను వ్యతిరేకించే తేదీగా గుర్తించారు అంటే, సరిగ్గా అదే తేదీనే, 1960లో డొమినికన్ రిపబ్లిక్‌లో అక్కడి నిరంకుశ పరిపాలకుడు రాఫియల్ ట్రిజిలో (రాఫెల్ ట్రూజిల్లో) కి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ముగ్గురు అక్కాచెల్లెళ్లు హత్యగావించబడ్డారు.రాజకీయ కార్యకర్తలైన, మిరాబాల్ (మీరాబల్) అక్క చెల్లెళ్లుగా పిలిచే 36 ఏళ్ల పాట్రియా, 34 ఏళ్ల మారియా, 26 ఏళ్ల మారియో థెరీసా అనే ఈ ముగ్గురు యువతులను పోలీసులు దారుణంగా హత్య చేశారు. ఈ ఘటనలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా తిరుగుబాటు జరిగి, ఆరు నెలల తరువాత నిరంకుశ పాలకుడు త్రిజిల్లో మరణించాడు. అనేక దేశాలలో 'మిరాబల్ సిస్టర్స్' మహిళల ప్రతిఘటనకి స్ఫూర్తి ఇచ్చే గుర్తులుగా మారారు.లాటిన్ అమెరికన్ దేశాలు నవంబర్ 25న వీళ్ళు చంపివేయబడ్డ రోజును స్త్రీలపై హింసను వ్యతిరేకించే అంతర్జాతీయ దినంగా జరపాలని 1970 ల నాటికే పిలుపునిచ్చాయి. 1981 ఆనాటి నుంచి ఒక్కొక్కటిగా ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో మహిళా హక్కుల కోసం పనిచేస్తున్న వివిధ సంస్థలు డిసెంబర్ 25వ తేదీ నుండి స్త్రీలపై హింసను వ్యతిరేకించే రోజుగా పాటించడం మొదలు పెట్టాయి. ఎన్నో ఏళ్ల తరువాత 1993లో మహిళలపై హింసను రూపుమాపేందుకై ఐక్యరాజ్య సమితి ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. 2000, ఫిబ్రవరి 7న అది మరొక తీర్మానాన్ని కూడా చేసింది. నవంబర్ 25వ తేదీ నుంచి 'స్త్రీలపై హింస వ్యతిరేక దినంగా' పాటించాలని, అలాగే ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో మహిళల హక్కుల కోసం పని చేస్తున్న సంస్థలు ఈ పిలుపు అందుకొని ప్రజలలో చైతన్యం తీసుకొచ్చేందుకు 16 రోజులపాటు ప్రచారం నిర్వహించాలని అధికారికంగా ప్రకటించారు.ఈ ప్రచార ఉద్యమాన్ని యుఎన్ వుమెన్ ప్రారంభిస్తూ, మహిళల హక్కులు మానవ హక్కులు అంటూ, మహిళలపై జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుందని స్పష్టం చేసింది. ఐక్యరాజ్య సమితి అంచనాల ప్రకారం ప్రపంచంలో 35% మంది మహిళలు భౌతిక, హింసను ఎదుర్కొంటూ ఉన్నారు. 736 మిలియన్ల మంది మహిళలు బాలికలుగా ఉన్నప్పుడే వైవాహిక జీవితంలోకి నెట్టబడ్డారు. 133 మిలియన్ల మంది బాలికలు ఇప్పటికీ జెనిటల్ మ్యూటేషన్ పేరుతో జననావయవాల విచిత్ర హింసను ఎదుర్కొంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా హత్యకు గురవుతున్న మహిళల్లో సగం మంది మహిళలు, వాళ్ళ జీవిత సహచరులు, తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యుల చేతుల్లో చంపబడుతున్నారు. 120 మిలియన్ల మంది బాలికలు బాల్యం బలవంతపు చర్యల్లోనే ఉన్నారు.భారతదేశంలోనూ మహిళలపై హింస ప్రతి ఆడదీ ఎన్నో రెట్లు పెరుగుతూనే ఉంది. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) రిపోర్ట్ ప్రకారం 2022లో స్త్రీలపై జరుగుతున్న నేరాలకు సంబంధించి 4,45,256 కేసులు నమోదు అయ్యాయి. అంటే, సుమారు ప్రతి గంటకి 51 ఎఫ్ఐఆర్‌లు నమోదు అవుతున్నట్టు అన్నమాట. 2020 సంవత్సరంలో 3,71,503 కేసులు నమోదయ్యాయి. స్త్రీల పైన జరుగుతున్న హింస రెండు ఏళ్ళలోనే ఎంత వేగంగా పెరిగిందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. స్త్రీలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా, కేవలం స్త్రీలు మాత్రమే ఉద్యమించకుండా, మగపిల్లలు, యువకులు, పురుషులు ఈ హింసకు మూల కారణాలను, అందుకు కారణం అయిన పురుషుల ఆధిపత్యాన్ని తెలుసుకునేలా చేయాలని, పురుషులను కూడా ఈ 16 రోజుల ప్రచారంలో భాగంగా చేసే హింసకు వ్యతిరేకంగా క్యాంపెయిన్ అంతటా నడుస్తుంది.ప్రపంచం అంతటా స్త్రీలపైన వివిధ రూపాల్లో జరుగుతున్న హింసాత్మకం.అన్ని చోట్లా అది సమాజపు ఆమోదం పొందుతున్నటువంటి విషయంగా కూడా ఉంటుంది. ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా రెండవ తరగతి పౌరులుగానే పరిగణించబడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లుహెచ్ఓ) 2000-2018 మధ్య 161 దేశాలలో చేసిన అధ్యయనాల నివేదిక ప్రకారం, ప్రపంచంలోని ప్రతి ముగ్గురు మహిళలలో ఒక మహిళ, అంటే 30 శాతం మంది ఆడవాళ్లు శారీరక హింసకు లేదా వారి జీవితాల్లో హింసకు గురవుతున్నారు.ప్రపంచ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న శారీరక హింస



జీవిత భాగస్వాముల చేతుల్లో ఎంతో ఎక్కువగా జరుగుతూ ఉంది. అమెరికాలో 29.8%, యూరప్ ప్రాంతంలో 25.4%, వెస్టన్ పసిఫిక్ ప్రాంతంలో 24.6%, మెడిటేరియన్ ప్రాంతంలో 37%, ఆఫ్రికా ప్రాంతంలో 36.6%, సౌత్ ఈస్ట్ ఏషియా ప్రాంతంలో 37.7% మహిళలు తమ జీవిత చేతుల్లో హింసకు గురవుతున్నారు. 15 నుంచి 49 సంవత్సరాల మధ్య వయసు మహిళలు ప్రపంచ వ్యాప్తంగా తమ జీవిత భాగస్వాముల్లోనే శారీరక హింసకు గురవుతున్నారు.ఈ నిత్య హింసా భయం, బెదిరింపులు, వారి కదలికలపై, చివరికి మాటలపై కూడా జరిగే నియంత్రణలు మహిళల శారీరక, మానసిక, శారీరిక జీవితాలపై, వాళ్ళ పునరుత్పత్తికి సంబంధించిన ఆరోగ్యం పైన తీవ్రమైన ప్రభావం చూపుతూ అధ్యానాలు తెలుపుతున్నాయి. ఐక్యరాజ్యసమితి స్త్రీలపై హింసకు సంబంధించిన నిర్వచనాలు జెండర్ కారణంగా ఎటువంటి హింసకు మానసికంగా లేదా శారీరకంగా, శారీరకంగా, శారీరకంగా లేదా శారీరకంగా లేదా శారీరకంగా లేదా శారీరకంగా లేదా ఎలాంటి హాని తలపెట్టినా, వీటి వల్ల ఏ స్త్రీ అయినా బాధకు గురైతే అవి అన్నీ కూడా హింస కిందికే వస్తాయి. పైన పేర్కొన్నటువంటి చర్యలు భయపెట్టినా, వారిని అలాంటి చర్యకు ఒప్పించినా, బలవంతపెట్టినా, వారి స్వేచ్ఛకు భంగం కలిగించినా, వీటన్నిటి కారణంగా మహిళల బహిరంగ జీవితం లేదా వ్యక్తిగత జీవితం నష్టపోయినా, అదంతా హింస కిందికే వస్తుంది.పెళ్లి లేదా సహజీవనంతో ఒక స్త్రీ, ఒక పురుషుడితో ఉన్నప్పుడు ఆ భాగస్వామి మహిళల పైన శారీరకంగా, శృంగారభరితంగా, మానసికంగా ఎలాంటి హాని తలపెట్టినా, ఒత్తిడి చేసినా, మానసికంగా అబ్యూస్ చేసినా, మహిళల ప్రవర్తనను నియంత్రించడానికి ప్రయత్నించినా ఇవన్నీ కూడా ఇంటిమేట్ పార్టనర్ చేసే హింస కిందికే వస్తాయి. అభ్యంతరకరంగా మహిళల శరీరాన్ని తాకడం, లైంగిక అత్యాచారానికి ప్రయత్నించడం, అత్యాచారం చేస్తానని బెదిరించడం, ఒక పనిని చేసిపెట్టినందుకు గాను సంబంధిత ఫేవర్స్‌ని పొందడం, ఇవన్నీ కూడా సెక్సువల్ హింస కిందకే వస్తాయి.ంత వివరణాత్మకమైన నిర్వచనాన్ని ఐక్యరాజ్యసమితి ఎందుకు ఇచ్చిందని అంటే, స్త్రీలపై జరుగుతున్న హింస పరిధి చాలా విశాలం, విస్తృతం, సామాజిక ఆమోదం కలిగినదై వుండటం వల్లనే. అంతేకాదు మతం, కులం, జాతి, విశ్వాసాలు, సాంప్రదాయాలు అనే పేరుతో ఈ హింసకు ధర్మబద్ధత కూడా తరచూ కల్పించబడుతూ వుంటుంది.ప్రపంచ వ్యాప్తంగా హత్య గావించబడుతున్న మహిళల్లో 38% మంది మహిళలు వారి సన్నిహిత సహచరుల చేతుల్లో చంపబడుతున్నారు. 42% మంది మహిళలు వారి జీవిత సహచరుల చేతుల్లో హింసకు, తన్నులకు గురై గాయాలు పాలవుతున్నారు. అంతేకాదు వాళ్లు కోరుకొని అకాల గర్భధారణలకు లేదా ఆ తన్నుల వల్ల గర్భ విచ్ఛితికి, గైనిక్ సమస్యలకు, అనారోగ్యాలకు చివరికి హెచ్ఐవి వంటి జబ్బులకు గురవుతున్నారు. భార్యల శరీరాలపై సమస్త హక్కులు వున్నాయని భావించే భర్తలు వారిపై చేసిన బలవంతపు చర్యల కారణంగా 1.5% మహిళలు హెచ్ఐవి జబ్బుకు బలయ్యారు. ఇదంతా ఒక ఎత్తయితే, ఈ శారీరక హింసలు, అత్యాచారాల వల్ల స్త్రీల శారీరక, మానసిక ఆరోగ్యం ఎంతగానో దెబ్బతింటున్నది. అలాంటి హింసల నుంచి బయటపడిన తర్వాత కూడా ఏళ్ల తరబడి మహిళలు మానసిక కుంగుబాటు, భయం, తీవ్ర ఆందోళన, ఆత్రుత, నిద్ర లేమి, ఆహారం తీసుకోవడంలో క్రమబద్ధత లేకపోవడం, ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు కలగడం, అందుకోసం ప్రయత్నించడం ఇలాంటివన్నీ కూడా వాళ్లలో జరుగుతూనే ఉన్నాయి.వెన్ను నొప్పి, పొత్తి కడుపులో నొప్పి, క్రానిక్ పెయిన్స్, కదిలేందుకు,

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం పోలీసులు విశ్వ ప్రయత్నాలు

న్యూఢిల్లీ,తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఎంతటి దుమారాన్ని రేపిందో అందరికీ తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీసు అధికారులు బెయిల్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అయితే వారికి ప్రతీసారీ నిరాశే మిగులుతోంది. ఈ కేసులో అరెస్ట్ అయిన పోలీస్ అధికారి తిరుపతన్న తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ కోసం అదనపు ఎస్పీ తిరుపతన్న సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది. దీనిపై కౌంటర్ దాఖలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమయం కోరింది. దీంతో జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌ల ధర్మాసనం కౌంటర్ దాఖలుకు రెండు వారాల సమయం ఇస్తూ.. తదుపరి విచారణ డిసెంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో అదనపు ఎస్పీ తిరుపతన్నను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ వేయగా.. అందుకు న్యాయస్థానం అంగీకరించలేదు. తిరపతన్నకు బెయిల్ రద్దు చేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. అయితే హైకోర్టు బెయిల్ రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం (అక్టోబర్ 24న) న్యాయస్థానం విచారణ చేసింది. జస్టిస్ బీవీ నాగరత్న , జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఛార్జ్‌షీట్ ఫైల్ చేసి మూడు నెలలు అయిన తర్వాత కూడా హైకోర్టు బెయిల్ ఎందుకు నిరాకరించిందని ధర్మాసనం ప్రశ్నిస్తూ.. తరుపరి విచారణను నవంబర్ 27కు వాయిదా వేసింది. ఈరోజు విచారణ జరిపిన సుప్రీం కోర్టు తదుపరి డిసెంబర్ 18వ తేదీకి వాయిదా వేసింది. కాగా.. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న తిరుపతన్నకు ఇటీవల హైకోర్టు బెయిల్ రద్దు చేసిన విషయం తెలిసిందే. తిరుపతన్న దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను న్యాయస్థానం నిరాకరించింది. తిరుపతన్న ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఆధారాలు ఉన్న నేపథ్యంలో బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసింది. కేసు విచారణ కీలక దశలో ఉన్న సమయంలో బెయిల్ ఇస్తే... దాన్ని వల్ల దర్యాప్తుపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని హైకోర్టుకు పోలీసులు తెలియజేశారు. పోలీసుల వాదనలతో హైకోర్టు ఏకీభవించింది. ఫోరెన్సిక్ ల్యాబరేటరీ నివేదిక ప్రకారం దర్యాప్తు చేయాలని ఖాకీలను కోర్టు ఆదేశించింది. అలాగే తిరుపతన్నకు బెయిల్ మంజూరు చేయలేమని స్పష్టం చేస్తూ.. ఈ కేసును హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. దీంతో హైకోర్టును తీర్పును సవాల్ చేస్తూ తిరుపతన్న సుప్రీంను ఆశ్రయించారు.

# దోస్తానీ ఎవరిది?

హైదరాబాద్,తెలంగాణ గడ్డ మీద పొలిటికల్ హీట్ అంతకంతకు పెరుగుతోంది. ఇష్యూ ఏదైనా ఇన్వాల్‌మెంట్ ఉంటే చాలు సీఎం రేవంత్‌ను ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తోంది బీఆర్ఎస్. లేటెస్ట్‌గా అదానీ పవర్ అగ్రిమెంట్స్ వ్యవహారం రచ్చకు దారి తీయడంతో.. స్కిల్ యూనివర్సిటీ కోసం తెలంగాణ సర్కార్ అదానీ నుంచి తీసుకున్న విరాళం హాట్ టాపిక్ అయింది.దీంతో రేవంత్‌ను టార్గెట్ చేసింది బీఆర్ఎస్. రాహుల్ గాంధీనేమో అదానీని విమర్శిస్తుంటే సీఎం రేవంత్ ఆయనతో దోస్తీ చేస్తున్నారంటూ అటాక్ చేసింది. ఇష్యూ అటు తిరిగి పెద్ద వివాదం అవుతుండటంతో సీఎం రేవంత్ అదానీ విరాళాన్ని తిరస్కరిస్తున్నామంటూ ప్రకటించారు. అయినా రేవంత్‌ను వదిలిపెట్టడం లేదు బీఆర్ఎస్. దావోస్‌లో చేసుకున్న 12వేల 400 కోట్ల విలువ చేసే ఒప్పందాల మాటేమిటని ప్రశ్నిస్తోంది. ఈ నేపథ్యంలో అదానీ వ్యవహారంలో రేవంత్ వర్సెస్ కేటీఆర్ అన్నట్లుగా పొలిటికల్ పిక్చర్ మారిపోయింది.అదానీతో తాను దోస్తీ చేస్తున్నానంటున్న కేటీఆర్..ఆయన అదానీని కలిసిన విషయం మర్చిపోయారంటూ విమర్శించారు సీఎం రేవంత్. అదానీతో అంటకాగింది బీఆర్ఎస్ నేతలేనని..గత సర్కార్ హయాంలో అదానీ సంస్థలకు ఎన్నో ప్రాజెక్టులు ఇచ్చారంటూ చెప్పుకొచ్చారు రేవంత్. నేషనల్ హైవేల నిర్మాణం, డేటా సెంటర్లు, ఇతర సంస్థలు ప్రారంభించడానికి కేటాయించిన భూముల విషయంలో మీ మీద ఏమైనా కేసులు పెట్టాలా అంటూ ప్రశ్నించారు.

కేటీఆర్ సీరియస్‌గా రియాక్ట్

అయితే రేవంత్ విమర్శల మీద కేటీఆర్ సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు. సీఎంలో నిస్పృహ, అసహనం కనిపిస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో అదానీకి పనులు ఇచ్చామంటూ తప్పుడు మాటలు చెప్తున్నారని మండిపడ్డారు. సీఎం అవగాహనా రాహిత్యంతో మాట్లాడితే ఎలా అంటూ ప్రశ్నించారు. అదానీ తమను కలిసి కొన్ని ప్రతిపాదనలు ఇస్తే అప్పటి సీఎం కేసీఆర్ తిరస్కరించారని చెప్పారు కేటీఆర్. తాను అదానీని సీక్రెట్‌గా ఏం కలవలేదని..తన ట్విట్టర్ అకౌంట్‌లోనే పెట్టానంటున్నారు కేటీఆర్. అంతేకాదు అదానీకి..తాము రెడ్ సిగ్నల్ వేస్తే.. రేవంత్ రెడ్ కార్పెట్ వేస్తున్నారని విమర్శించారు.అదానీ విరాళం వద్దంటూ రేవంత్ బ్యాక్ స్టెప్ వేయడం తమ విజయమే అంటోంది బీఆర్ఎస్. తాము ఒత్తిడి చేయడం వల్లే..రాహుల్ గాంధీ కాంగ్రెస్ అధిష్టానం రేవంత్‌ను చీవాట్లు పెట్టిందని..అందుకే హడావుడిగా విరాళం వద్దంటూ ప్రకటించారని చెప్తోంది. అంతేకాదు అదానీ దగ్గర చెక్కు తీసుకున్నప్పుడు రేవంత్‌కు అదానీ కథేంటో తెలియదా అని ప్రశ్నిస్తోంది.మరోవైపు బీజేపీ కూడా రేవంత్‌ను టార్గెట్ చేస్తుండటం హాట్ టాపిక్ అవుతోంది. ఎవరికి భయపడి చెక్ వాపస్ చేశారో రేవంత్ రెడ్డి చెప్పాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఒప్పందం చేసుకున్నప్పుడు రాహుల్ గాంధీకి ఎందుకు భయపడలేదు.? చెక్ వాపస్ ఇవ్వకపోతే రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ ఇవ్వనని చెప్పాడా.? అంటూ ఎద్దేవా చేస్తున్నారు కమలం లీడర్లు. అదానీతో దావోస్‌లో చేసుకున్న రూ.12వేల కోట్ల ప్రాజెక్టును కూడా రద్దు చేస్తున్నారా అని నిలదీస్తున్నారు.ఇలా అదానీ వ్యవహారం సీఎం రేవంత్‌కు హెడెక్‌గా మారింది. వంద కోట్ల విరాళం వెనక్కి ఇచ్చే వరకు ఒక లొల్లి ఉంటే..ఇప్పుడు దావోస్ ఒప్పందం మాటేమిటని ప్రెజర్ మొదలైంది. దీంతో అగ్రిమెంట్లు రద్దు చేయడం అంత ఈజీ కాదన్నట్లుగా చెప్తున్నారు సీఎం రేవంత్. దానికి లీగల్‌గా సమస్యలు ఉంటాయని చెప్పుకొస్తున్నారు.

ఒప్పందాల సంగతేంటి అంటూ..

ఈ విషయంలో కూడా రేవంత్‌ను టార్గెట్ చేస్తోంది అపోజిషన్ బీఆర్ఎస్. రేవంత్ రెడ్డి తెలంగాణకు సీఎంగా ఉంటూ అదానీ, అల్లుడు, అన్నదమ్ముళ్ల కోసమే పనిచేస్తున్నారని విమర్శిస్తోంది. కాంగ్రెస్ పార్టీ విధానం ప్రకారమే విరాళం వెనక్కి తీసుకుంటే ఒప్పందాల విషయంలో కూడా అంతే సీరియస్‌గా ఎందుకు రియాక్ట్ కావడం లేదో చెప్పాలంటోంది. ఎవరూ విరాళం తీసుకున్నా చర్యలు తీసుకోవాల్సిందేనంటూ రాహుల్ చేసిన కామెంట్స్‌ను కూడా బీఆర్ఎస్ ప్రస్తావిస్తోంది.అదానీతో దోస్తీ చేస్తూ రేవంత్ దోచుకుంటున్నారని బీఆర్ఎస్ అంటే..కేసీఆర్ హయాంలో అదానీకి పనులు ఇచ్చారంటూ సీఎం ఆరోపిస్తున్నారు. ఆ కామెంట్స్‌కు కేటీఆర్ స్ట్రాంగ్ రిప్లై ఇచ్చారు. అదానీతో భేటీ అయింది వాస్తవమే కానీ..ఆయన ప్రపోజల్‌ను తిరస్కరించామని అంటున్నారు. కేంద్రం ఇచ్చిన ప్రాజెక్టులే తప్ప తాము అదానీకి కట్టబెట్టిందేమి లేదంటోంది బీఆర్ఎస్.వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడి రేవంత్ పరువు తీసుకుంటున్నారని అటాక్ చేశారు.

# కాంగ్రెస్,బీఆర్ఎస్ వైఖరి కోసం బీజేపీ చూస్తోందా?



హైదరాబాద్,తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో కాంగ్రెస్, బీజేపీ క్లారిటీకి రాలేకపోతున్నాయా? ఆశావహులు పెద్ద ఎత్తున ఎవరికి వాళ్ళు ప్రయత్నాలు చేసుకుంటున్నా అధిష్టానాల వైపు నుంచి ఎందుకు స్పందన లేదు? లెక్కలు పక్కాగా కుదరడం లేదా? లేక అంతకు మించిన సమస్యలు వేరే ఉన్నాయా? అవసరానికి మించిన డిమాండే ఆలస్యానికి కారణం అవుతోందా? లేక అవతలి వాళ్ళని చూసి మనం అభ్యర్థుల్ని ప్రకటిద్దామన్న వైఖరి ఉందా? వచ్చే మార్చిలో ఖాళీ అవబోతున్న ఎమ్మెల్సీ స్థానాల విషయమై తెలంగాణలో ఉత్కంఠ పెరుగుతోంది. ఈ సీట్లను కైవసం చేసుకునేందుకు అధికార, ప్రతిపక్షాలు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. పదేళ్ల తర్వాత రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్‌లో చాలా మంది ఎమ్మెల్సీ సీటుపై ఆశతో ఉన్నారు. మెదక్, నిజామాబాద్, కరీంనగర్, అదిలాబాద్ పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు సమీపిస్తున్నాయి. ప్రస్తుతం ఇక్కడ కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఉన్నారు. ఈ సారి ఆయన బరిలో ఉండే అవకాశం లేదంటున్నారు. అందుకే కొత్త అభ్యర్థి కోసం అన్వేషిస్తోంది తెలంగాణ కాంగ్రెస్. అలాగే ఖమ్మం, నల్లగొండ , వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ సీటు కూడా ఖాళీ అవుతోంది. దీంతో ఆయా జిల్లాల్లో పార్టీకి ఉన్న బలం, ఉపాధ్యాయ వర్గాల్లో ఆదరణ లాంటి లెక్కలు చూసుకుంటూ కసరత్తు చేస్తోందట పీసీసీ. ఇప్పటికే ఈ సీటులో సిపిఎం అనుబంధ ఉపాధ్యాయ సంఘం ఎమ్మెల్సీ ఉన్నారు. తిరిగి సీటు వారికే ఇస్తారా? లేక కాంగ్రెస్ తరపున అభ్యర్థిని నిలబెడతారా అన్న విషయంలో ఇంకా క్లారిటీ రాలేదట. దీనిపై ఒక నిర్ణయం తీసుకునేందుకు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ దీపాదాస్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌తో కలిపి కమిటీ వేస్తారన్నది ఏఐసీసీ వర్గాల సమాచారం. నిర్ణయం ఫైనల్ అయ్యాక జిల్లాల వారీగా సీనియర్ లీడర్స్‌కు బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉన్నట్టు సమాచారం. కమ్యూనిస్టులతో సంబంధం లేకుండా నేరుగా తామే పోటీ చేసేట్టయితే%ౌ%మొదటి నుంచి పార్టీ కోసం కష్టపడి పనిచేస్తూ.. విధేయులుగా ఉన్న వారికే అవకాశం ఇవ్వాలనుకుంటున్నట్టు తెలుస్తోంది. అదే సమయంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకుండా సీట్లు త్యాగం చేసిన వారు, పక్క పార్టీల నుండి వచ్చిన వారు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారట.మొత్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ పెద్ద కసరత్తే చేస్తున్నట్టు తెలుస్తోంది. అధికారంలో ఉన్న పట్టు తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలనుకుంటున్నారట కాంగ్రెస్ పెద్దలు. ఇక అటు కమలం పార్టీది డిఫరెంట్ స్టోరీ. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక, ప్రకటన అంటూ కొన్నాళ్ళు హడావిడి చేసిన తెలంగాణ బీజేపీ ఆ తర్వాత చల్లబడిపోయింది. అయితే%ౌ% ఇది వ్యూహాత్మకమా అన్న చర్చ జరుగుతోంది పొలిటికల్ సర్కిల్స్‌లో. బలాబలాలతో నిమిత్తం లేకుండా టీచర్, గ్రాడ్యుయేట్ రెండు సీట్లలో పోటీ చేయాలని డిసైడ్ అయింది బీజేపీ. అభ్యర్థుల ఎంపికపై కూడా ప్రాథమిక చర్చ జరగడంతో ఎవరికి వారు తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు ఆశావహులు. టిక్కెట్ రేస్‌లో కొన్ని పేర్ల విషయంలో గట్టి ప్రచారమే జరిగింది. దాదాపుగా ఒక నిర్ణయానికి వచ్చేసినట్టేనని, ఒకటి రెండు రోజుల్లో అభ్యర్థులను ప్రకటిస్తామని కూడా అప్పట్లో చెప్పారు బీజేపీ పెద్దలు. ఒక కమిటీ వేసి ఎన్నికలు జరిగే ప్రాంతాల జిల్లాల అధ్యక్షుల అభిప్రాయం కూడా తీసుకుంది పార్టీ. ఆ కమిటీ రిపోర్ట్ ఇచ్చినా, రేపో మాపో అని పార్టీ పెద్దలే చెప్పినా%ౌ%.. ఇప్పటి వరకు నిర్ణయం మాత్రం బయటికి రాలేదు. ముందే అభ్యర్థులను ప్రకటిస్తే ఓటర్ల నమోదులో జాగ్రత్తలు తీసుకుని లైన్ క్లియర్ చేసుకుంటామనుకున్నారట ఆశావహులు. కానీ%ౌ% అంత హడావిడి చేసి ఉన్నట్టుండి సైలెంట్ అయ్యారు బీజేపీ పెద్దలు. అసలు ఎందుకు అలా జరిగిందో, తిరిగి ఎప్పుడు ప్రకటిస్తారో అర్థంకాక బుర్రలు గోక్కుంటున్నారట పార్టీ నేతలు. అయితే ఎవరికి వారు ముందే అభ్యర్థుల్ని ప్రకటిద్దామని అనుకున్నా ఆ తర్వాత అవతలి వాళ్ళని చూసి మనం ఫైనల్ అవుదామని అనుకోవడంతో రెండు పార్టీల నిర్ణయాలు వాయిదా పడ్డట్టు తెలుస్తోంది. ప్రధానంగా కాంగ్రెస్ పోటీలో ఉంటుందా, లేక కమ్యూనిస్టులకు సపోర్ట్ చేస్తుందా అన్న విషయంలో క్లారిటీ వచ్చాక, అటు బీఆర్ఎస్ వైఖరి ఏంటో తేలాక తాము నిర్ణయం తీసుకోవాలని కమలం పెద్దలు భావిస్తున్నట్టు సమాచారం. ఇలా ప్రధాన పార్టీల నాయకులు ఎవరికి వారు అవతలి వాళ్ల వ్యూహం ఏంటో చూద్దామని అనుకోవడంతో తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థుల ఎంపికపై సస్పెన్స్ అలాగే కొనసాగుతోంది.

# తెలంగాణకు ఫ్యూచర్ ప్లాన్...



హైదరాబాద్,తెలంగాణ అభివృద్ధిని స్పీడప్ చేసేందుకు రేవంత్ హయాంలోని ప్రజా ప్రభుత్వం వేగవంతమైన చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ 2050 పేరిట మాస్టర్ ప్లాన్ రూపొందిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యలను తొలగించేందుకు ?2,232 కోట్లతో రాజీవ్ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్, ?1,580 కోట్లతో నాగ్‌పుర్ నేషనల్ హైవేపై డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. ముఖ్యంగా మెహిదీపట్నం వద్ద స్కైవాక్ నిర్మాణానికి రక్షణ శాఖ పర్మిషన్ తెప్పించడం పెద్ద విజయంగా సీఎంవో పేర్కొంది.

మెట్రో రెండో దశకు ఆమోదం..

24,237 కోట్లతో మెట్రో సెకండ్? పేజ్? పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నగరం చుట్టూ ?18 వేల కోట్లతో ఆర్‌ఆర్‌ఆర్ (ఔటర్? రింగ్? రోడ్డు) నిర్మించనున్నారు. హెచ్‌సీఐటీఐ ప్రాజెక్టులో భాగంగా జీహెచ్‌ఎంసీ పరిధిలో రోడ్ల నిర్మాణానికి ?8,996 కోట్లతో ప్రపోజల్స్ సిద్ధంచేసి ?596 కోట్ల అంచనాలతో వరదనీటి కాల్వలను, కూడళ్లలో వర్షపు నీరు నిలవకుండా భూగర్భబావులను ఏర్పాటు చేస్తున్నారు. కేబీఆర్ పార్కు చుట్టూ ?826 కోట్లతో ఆరు జంక్షన్లను డెవలప్?మెంట్? చేయనున్నారు. ?360 కోట్లతో మీరాలం చెరువు వద్ద 4 లేన్ల ఫ్లైఓవర్? నిర్మిస్తున్నారు.

ఫ్యూచర్ సిటీ నిర్మాణం.. మరెన్నో కొత్త ప్రాజెక్టులు..

30,000 ఎకరాల్లో ఫ్యూచర్‌సిటీ నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఫార్మాసిటీతోపాటు ఏఐ నగరం, సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్, హెల్త్‌కేర్ టెక్నాలజీ వంటి అధునాతన టెక్నాలజీ పరిశ్రమల కేంద్రంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దబోతున్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీకి ఇప్పటికే శంకుస్థాపన చేయగా త్వరలోనే క్రీడా యూనివర్సిటిని నెలకొల్పబోతున్నారు.

మూసీ పునరుజ్జీవం.. చెరువుల పరిరక్షణ..


హైదరాబాద్‌లో చెరువులు, నాళాలు, గవర్నమెంట్? ఆస్తుల పరిరక్షణకు హైడ్రా ఏర్పాటు చేయడం అన్ని వర్గాల్లో సంతోషం వ్యక్తం అయ్యింది. అదే విధంగా మూసీ పునరుజ్జీవంతోపాటు హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లకు పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రతిపాదనలు రెడీ చేశారు. మూసీలోకి చేరుతున్న మురుగును కంప్లీట్?గా శుభ్రం చేసేందుకు కొత్తగా 39 ఎస్‌టీపీలను ఏర్పాటు చేయబోతున్నారు. ఎల్లంపల్లి నుంచి 20 టీఎంసీల నీటిని తరలించి, హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చేలా భారీ ప్రణాళికలు చేస్తున్నారు. బాపూఘాట్‌ను తీర్చిదిద్ది, గాంధీ ఐడియాలజీ సెంటర్?ను ఏర్పాటు చేయబోతున్నారు.

# మతం మారి ఆ రిజర్వేషన్లు పొందడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే



న్యూఢిల్లీ,ఇతర మత విశ్వాసాలను పాటిస్తూ.. రిజర్వేషన్ల ప్రయోజనాలు పొందేందుకు తాము హిందువులని చెప్పడాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఇది రాజ్యాంగాన్ని మోసం చేయడమేనని తేల్చిచెప్పింది. క్రైస్తవ మతంలోకి మారిన ఓ మహిళకు షెడ్యూల్డ్ క్యాస్ట్ కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇవ్వడాన్ని నిరాకరిస్తూ మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఉద్యోగం కోసం ఆ మహిళ తాను హిందువునని చెప్పడాన్ని తప్పుబట్టింది. వేరే మతంలోకి మారాలనుకునేవారు ఆ మతానికి చెందిన సిద్ధాంతాలను, సూత్రాలను విశ్వసించడం ముఖ్యమని పేర్కొంది. మారుతున్న మతంపై ఎలాంటి నమ్మకం లేకుండా మత మార్పిడి ఉద్దేశం కేవలం రిజర్వేషన్ల ప్రయోజనాల కోసమైతే పర్మిషన్ ఇవ్వమని తేల్చిచెప్పింది. పిటిషనర్ క్రైస్తవ మతాన్ని అనుసరిస్తున్నానని, ఆలయాలకు వెళ్తున్నాని చెప్పారు గానీ.. తిరిగి హిందూమతంలో చేరినట్లు ఎక్కడా కూడా ఆధారాలు ఇవ్వలేదని కోర్టు చెప్పింది. రికార్డుల ప్రకారం పిటిషనర్ క్రిస్టియన్ అని నిర్ధారణ అవుతుందని.. అయినా కూడా ఆమె హిందువునని, ఉద్యోగం కోసం ఎస్సీ సర్టిఫికేట్ కోరుతున్నారని చెప్పింది. ఈ ద్వంద్వ వైఖరిని ఆమోదించలేమని పేర్కొంది. ఇది సామాజిక విలువలకు విరుద్ధమని, రాజ్యాంగాన్ని మోసం చేయడమేనని తేల్చిచెప్పింది. అయితే ఈ కేసులో పిటిషనర్ సెల్వరాణి అనే మహిళ.. హిందూ తండ్రికి, క్రిస్టియన్ తల్లికి జన్మించారు. మూడేళ్ల వయసులోనే ఆమె బాప్టిజం తీసుకున్నారు. 2015లో ఓ ప్రభుత్వ ఉద్యోగం కోసం తాను హిందువునని, తన తండ్రి ఎస్సీ కులానికి చెందిన వ్యక్తి అని చెబుతూ ఎస్సీ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేశారు. దీనిపై విచారణ జరిపిన స్థానిక యంత్రాంగం ఆమె దరఖాస్తును రిజెక్ట్ చేసింది. ఆ తర్వాత ఆమె మద్రాసు హైకోర్టులో సవాల్ చేయగా.. అక్కడ కూడా కోర్టు తిరస్కరించింది. చివరికీ సుప్రీంకోర్టులో కూడా ప్రతీకూలంగా తీర్పు వచ్చింది.

# ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్



న్యూఢిల్లీ,: భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టబోతున్నది. వీనస్‌తో పాటు గగన్‌యాన్, చంద్రయాన్-3 ప్రాజెక్టులకు సిద్ధమవుతున్నది. 2028లో ఇస్రో శుక్రయాన్ మిషన్ ప్రయోగించనుండగా.. ఈ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపిందని ఇస్రో డైరెక్టర్ నీలేశ్ దేశాయ్ తెలిపారు. సింథటిక్ ఎపర్చర్ రాడార్, అల్ట్రావైలెట్ ఇమేజింగ్ సిస్టమ్ తదితర అత్యాధునిక టెక్నాలజీతో కూడిన పరికరాలతో శుక్రుడి వాతావరణంపై పరిశోధన జరుపనున్నది. దట్టమైన కార్బన్‌డయాక్సైడ్, సల్ఫ్యూరిక్ ఆమ్లం, క్రియాశీల అగ్నిపర్వతాలను గుర్తించడంతో పాటు గ్రహం భౌగోళిక కార్యకలాపాలను అంచనా వేయడం మిషన్ ముఖ్య లక్ష్యాల్లో ఒకటి. చంద్రయాన్-3 విజయం తర్వాత.. జపాన్‌తో కలిసి చంద్రయాన్-4 ఇస్రో చేపట్టనున్నది. ఈ ప్రాజెక్టులో చంద్రుడిపై మట్టి, రాతి నమూనాలను సేకరించి తిరిగి భూమిపైకి చేరుకునేలా ప్రయోగం చేపట్టబోతున్నది. ఈ మిషన్‌కు కేంద్రం ఆమోదం తెలిపితే.. 2030 నాటికి మిషన్‌ను నిర్వహించగలుగనున్నట్లు నీలేశ్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మిషన్ శాస్త్రీయ ప్రాముఖ్యతను వివరించారు. మార్స్ ఆర్బిటర్ మిషన్ (మంగళ్‌యాన్) సాధించిన విజయాల ఆధారంగా ఇస్రో మార్స్ ప్రోగ్రామ్‌ను సైతం విస్తరిస్తున్నది. రాబోయే దశలో రెడ్ ప్లానెట్ చుట్టూ పరిభ్రమించడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నించనున్నట్లు పేర్కొన్నారు. మార్స్ మిషన్‌లో ఓ ఉపగ్రహాన్ని అంగారకుడి కక్ష్యలో ఉంచడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నాలు చేస్తామన్నారు. ఆ గ్రహంపై మరింత లోతుగా అధ్యయనం చేస్తామన్నారు. అలాగే, గగన్‌యాన్‌లో కీలకమైన మైలురాయిని చేరుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. తొలిసారిగా గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఆస్ట్రోనాట్స్‌ని అంతరిక్షంలోకి తీసుకువెళ్లనున్నది. రాబోయే రెండేళ్లలో మిషన్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4ని భాగంగా వాతావరణ, సముద్రంపై పరిశోధనలను మెరుగుపరిచేందుకు కొత్త సెన్సార్లతు ఉపగ్రహాలను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4 సిరీస్‌లో భాగంగా ప్రయోగించనున్న కొత్త సెన్సార్లు, ఉపగ్రహాలపై చర్చలు జరుపుతున్నామన్నారు. ఇక తొలిసారిగా అంతరిక్ష కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికలకు సైతం కేంద్రం ఆమోదం తెలిపింది. ఇది ఐఎస్‌ఎస్ కంటే చిన్నగా ఉంటుంది. ఇస్రో స్పేస్ సెంటర్‌లో ఐదు మాడ్యూల్స్ ఉంటాయి. తొలి మాడ్యూల్ 2028లో ప్రారంభించనున్నారు. పూర్తి స్టేషన్ నిర్మాణం 2035 నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.

# రూటు మార్చిన చంద్రబాబు – కీలక నిర్ణయం..!!



అమరావతి, ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అవుతోంది. దీంతో, ఇక పాలనా పరంగా వేగంగా నిర్ణయాలు అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు తమ ప్రాధాన్యతాంశాల ను స్పష్టం చేసారు. అధికారుల వ్యవహార శైలిలోనూ మార్పు రావాలని సూచన చేసారు. ఇదే సమయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కలెక్టర్లు, ఎస్పీలతో రెండు రోజుల సమావేశానికి నిర్ణయించింది. పాలనా పరంగా దిశా నిర్దేశానికి సిద్దమైంది. కలెక్టర్ల సదస్సు ఏపీ ప్రభుత్వం కలెక్టర్ల సదస్సుకు షెడ్యూల్ ఖరారు చేసింది. డిసెంబరు 3, 4 తేదీల్లో ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తవుతోంది. దీంతో, పాలనా పరంగా ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలు.. అమలు పైన సమీక్ష చేయటంతో పాటుగా కొత్త లక్ష్యాలను నిర్దేశించనున్నారు. తొలి కలెక్టర్ల సమావేశంలో ఇచ్చిన అజెండా అమలు పైన చర్చ జరగనుంది. అదే విధంగా అభివృద్ధి - సంక్షేమం పైన ఈ సమావేశంలో ప్రభుత్వం అధికారులకు దిశా నిర్దేశం చేయనుంది. ఈ సారి కలెక్టర్ల సమావేశ అజెండాలో భూ రికార్డుల పునఃపరిశీలన, నూతన పరిశ్రమల ఏర్పాటు ప్రధాన అంశాలుగా ఉండనున్నాయి. అదే సమయంలో వ్యవసాయం, నీటి పారుదల అంశాల పైన ప్రత్యేకంగా చర్చించనున్నారు. ' దిశా నిర్దేశం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కీలక శాఖల పైన శ్వేత పత్రాలు విడుదల చేసారు. అదే సమయంలో తమ లక్ష్యాలను స్పష్టం చేసారు. తొలి ఆరు నెలల కాలంలో సాధించిన పురోగతి.. ఫలితాల పైన సమీక్ష చేయనున్నారు. కలెక్టర్ల సమావేశంలో రెండో రోజు ఎస్పీలతోనూ సమావేశం నిర్వహించనున్నారు. శాంతి భద్రతల విషయం ఇప్పుడు ప్రభుత్వానికి ప్రతిష్ఠాత్మకంగా మారింది. దీంతో, ఈ సమావేశంలో గంజాయి, మాదకద్రవ్యాల కట్టడి, శాంతిభద్రతలు, సోషల్‌మీడియా పోస్టింగ్స్ లో కఠినంగా వ్యవహరించాలని నిర్దేశం చేయనున్నారు. ఇక, భూముల పైన పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తుండటంతో భూ రికార్డుల పరిశీలన..ఫిర్యాదుల పరిష్కారం పైన ప్రభుత్వం కీలక సూచనలు చేసే అవకాశం కనిపిస్తోంది. కార్యాచరణ ఖరారు ఈ పారి తమ పాలన పూర్తిగా పొలిటికల్ గవర్నెన్స్ లోనే ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు. అదే సమయంలో హామీల అమలు కోసం క్షేత్ర స్థాయిలో అమలు పైన ప్రభుత్వం కలెక్టర్లకు మార్గనిర్దేశం చేయనుంది. పాలనా పరమైన లక్ష్యాలను అందుకోవటం లో రూటు మార్చిన చంద్రబాబు.. ఇక కఠినంగానే ఉంటానని ఇప్పటికే స్పష్టం చేసారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ సైతం అధికారులకు పలు సూచనలు చేయనున్నారు. ప్రభుత్వ నిర్ణయాలు మరింత పక్కాగా అమలయ్యేలా ఈ రెండు రోజుల సదస్సు ద్వారా ప్రభుత్వం కార్యాచరణ ఖరారు చేయనుంది.

## కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు

హైదరాబాద్,తెలంగాణలో కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. తమలో విభేదాలు అంటూ పసలేని విమర్శలు చేస్తే ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది కాకుల్లా అరుస్తున్నారని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కాగా, మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకోవడానికి రుణ సదుపాయం కల్పిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. హైడ్రా, మూసీ విషయంలో పూర్తిగా ఆలోచించాకే ముందుకు పోతున్నామన్నారు. మూసీ ప్రాజెక్టు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాలు

# బీజేపీని తట్టుకొని కాంగ్రెస్ నిలబడాలంటే ఈ స్ట్రాటజీ తప్పనిసరి



హైదరాబాద్,ఒక పార్టీకి హవా పెరిగితే ఆపే శక్తి ఎవరికీ ఉండదు. అయితే ఆ హవా తీసుకురావడమే కీలకం. కాంగ్రెస్ అంటేనే ఒక అపవాదు ఉంటుంది. ఎవరికి వారే ఉంటారు. ఎవరి ఆట వారే ఆడుతారని. అలాంటి కాంగ్రెస్ లో అందరినీ ఒక్కతాటిపైకి తేవడం కీలకం. అప్పుడే విజయానికి దగ్గరి దారి సాధ్యమన్న సూచనలు వస్తున్నాయి. ప్రతి ఓటమి విజయానికి మెట్టుగా చేసుకుంటేనే భవిష్యత్ అంటున్నారంతా. మరి హస్తం పార్టీ స్ట్రాటజీలు మారుస్తుందా?కింద పడిన ప్రతిసారీ అంతకు రెట్టింపు వేగంతో లేవాలి. ఫస్ట్ కాంగ్రెస్ లో ఇది అలవాటు చేసుకోవాలన్న సూచనలు పెరుగుతున్నాయి. లక్ పైనే అన్ని ఆశలు పెట్టుకోవడం ఆపేయాలని, మైనస్ పాయింట్స్ ను గుర్తించడం, తమ తప్పుల్ని సరి చేసుకోవడం, కిందిస్థాయి నాయకత్వానికి స్వేచ్ఛ ఇవ్వడం, ప్రజలకు భరోసా వస్తేనే ఆశీర్వదిస్తారన్నది గుర్తుంచుకోవడం ఇవన్నీ కీలకంగా మారుతున్నాయి. మొన్నటి లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు రాబట్టుకుంది. కేరళ, పంజాబ్, తెలంగాణ, నాగాలాండ్, మేఘాలయ, లక్షద్వీప్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో అదనపు సీట్లు వచ్చాయి. బీజేపీని కాంగ్రెస్ నేరుగా ఎదుర్కొన్న చోట వెనుకబడిపోయింది. సార్వత్రిక ఎన్నికల నుంచి కాంగ్రెస్ కు వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. హర్యానాలో ఓటమి, మహారాష్ట్ర, జమ్మూ కాశ్మీర్‌లో పేలవప్రదర్శన ఓ సవాల్ గా మారింది. మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడి కూటమి కింద పోటీ చేసిన 101 సీట్లలో కేవలం 16 స్థానాల్లో మాత్రమే హస్తం పార్టీ గెలిచింది. స్ట్రైక్ రేట్ 16 శాతంగానే ఉండిపోయింది. అదే లోక్‌సభ ఎన్నికల సమయంలో మహారాష్ట్రలో 76 శాతం స్ట్రైక్ రేట్ సాధించారు. అక్కడి కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోలే కూడా ఓడిపోయారు. మహారాష్ట్రలో పోటీ చేసిన 17 ఎంపీ సీట్లలో 13 గెలుచుకుంది. దానికి, ఇప్పటి అసెంబ్లీ ప్రదర్శనకు పూర్తి రివర్స్ గా ఫలితం వచ్చింది. సో దీన్ని కచ్చితంగా డీకోడ్ చేసుకోవాలంటున్నారు.జార?ండ్‌లో INDIA కూటమి విజయం సాధించినా.. క్రెడిట్ ఎక్కువగా జార?ండ్ ముక్తి మోర్చాకు దక్కింది. ఎందుకంటే పోటీ చేసిన 43 సీట్లలో 34 గెలిచి 79 శాతం స్ట్రైక్ రేట్ సాధించింది. అటు కాంగ్రెస్ 30 సీట్లలో పోటీ చేసి 16 సీట్లను గెలుచుకుని 53 శాతం స్ట్రైక్ రేట్‌ను మాత్రమే సాధించింది. నిజానికి మహారాష్ట్ర వంటి వ్యూహాత్మకంగా ముఖ్యమైన రాష్ట్రంలో ఓటమి అంటే పెద్ద ఎదురు దెబ్బే. ఇక వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు, నవంబర్ లో బిహార్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ రెండూ కాంగ్రెస్ కు అగ్ని పరీక్షగా మారబోతున్నాయి. అప్పటికైనా సెట్ అవ్వాలంటే ఇప్పటి నుంచే దీర్ఘకాల వ్యూహాలు అమలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.కేవలం అదానీ ఇష్యూ, కులగణన, బీజేపీ అవినీతి చేస్తోందని ఇలాంటివి పట్టుకుని వెళ్తే ఉపయోగం ఉండబోదని, ప్రజా మద్దతును ఎన్నికల విజయాలుగా మార్చగల బలమైన సంస్థాగత నిర్మాణం అవసరం అంటున్నారు. సో ఇలాంటి సూచనలు పెరగడంతో ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తించిన కాంగ్రెస్ ఢిల్లీ ఎన్నికల తర్వాత భారీ సంస్థాగత పునర్నిర్మాణం చేపట్టాలని డిసైడ్ కూడా అయింది. 2022లో ఉదయ్‌పూర్ చింతన్ శిబిర్‌లో అలాగే 2023లో జరిగిన రాయ్‌పూర్ ప్లీనరీలో కాంగ్రెస్ తాము ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించింది.ప్రచారంలో క్రియేటివిటీ పెంచడం, కొత్త కొత్త పథకాలకు ఆలోచన చేయడం, అందరి సలహాలు సూచనలు తీసుకోవడం ఇవన్నీ కీలకం కాబోతున్నాయి. సమాచార ప్రసారం రెండువైపుల నుంచి ఉండేలా చూసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. దేశంలో కొత్త జెనరేషన్ వస్తోంది. సో మారిన జెనరేషన్ కు తగ్గట్లుగా వ్యూహాలు ఉండాలి. అడ్వాన్స్ డ్ గా ఆలోచిస్తేనే ఏ విజయమైనా సాధ్యమవుతుంది. ప్రజలకు ఏది అవసరమో కూడా చూడడం.. గట్టిగా కౌంటర్ చేయడం ఇవన్నీ కీలకమే. ఇప్పుడు ప్రియాంక గాంధీ కూడా ప్రత్యక్ష రాజకీయ పోరాటంలో దిగి వయనాడ్ లో భారీ విజయం సాధించారు. ఒకరు నార్త్, ఇంకొకరు సౌత్ కు రిప్రజెంటేటివ్. అన్నా చెల్లెలు జోడీ కాంగ్రెస్ దశ దిశను మార్చేలా సాగాలంటున్నారు. బీజేపీకి అసలైన ప్రత్యామ్నాయంగా ఎదగడానికి స్ట్రాటజీలు కూడా మారాల్సిన టైం వచ్చేసిందంటున్నారు. చేసింది చెప్పుకోకపోవడం కూడా కాంగ్రెస్ కు మైనస్ అవుతోందన్న వాదన ఆ పార్టీ నుంచి వినిపిస్తోంది. సో కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఓ చౌరస్తాలో ఉంది. విజయమార్గంవైపు వెళ్లే దారి కూడా ఆ పార్టీ చేతిలోనే ఉంది. అయితే ఆ విజయ రహస్యాన్ని పట్టుకోవాలంతే.

## ఐఐటీ బాంబే విద్యార్థి అరెస్టు

ముంబై,ఐఐటీ ముంబై విద్యార్థి దారుణంగా మోసపోయాడు. అతని వద్ద నుంచి డిజిటల్ అరెస్టుతో రూ. 7.29 లక్షలు కాజేశారు. ట్రాయ్ నుంచి ఫోన్ చేస్తున్నామని చెబుతూ ఓ వ్యక్తి అతన్ని బెదిరించాడు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల్లో డిజిటల్ అరెస్టులు ఎక్కువగా జరుగుతున్న విషయం తెలిసిందే. వివరాల్లోకి వెళ్తే.. ఈ ఏడాది జూలైలో ఓ గుర్తు తెలియని నెంబర్ నుంచి 25 ఏళ్ల స్టూడెంట్‌కు ఫోన్ కాల్ వచ్చింది. ట్రాయ్ ఆఫీసు నుంచి కాల్ చేస్తున్నామని, మొబైల్ నెంబర్‌పై 17 ఫిర్యాదులు ఉన్నాయని అతను బెదిరించాడు. అయితే నెంబర్‌ను డీయాక్టివేట్ చేయకుండా ఉండేందుకు .. పోలీసుల నుంచి ఎన్వోసీ సర్టిఫికేట్ అవసరం ఉంటుందని ఆ ఉద్యోగి స్టూడెంట్‌కు చెప్పాడు. ఫోన్ కాల్‌ను సైబర్ క్రైం బ్రాంచ్ పోలీసులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్లు అతను చెప్పాడు. ఆ తర్వాత వాట్సాప్ కాల్‌లో ఓ వ్యక్తి పోలీసు ఆఫీసర్ దుస్తుల్లో కనిపించాడు. బాధితుడి ఆధార్ నెంబర్ అడిగాడతను. ఆ నెంబర్ నుంచి మనీల్యాండరింగ్ జరుగుతున్నట్లు ఆరోపించాడు. యూపీఐ ద్వారా 29 వేలు ట్రాన్స్‌ఫర్ చేసేలా విద్యార్థిని వత్తిడి చేశాడు. ఆ తర్వాత డిజిటల్ అరెస్టు చేసిన విద్యార్థిని ఎవరితో కాంటాక్టు కాకుండా చేశాడు. తర్వాత రోజు ఫోన్ చేసి మరిన్ని డబ్బులు డిమాండ్ చేశాడు. ఆ సమయంలో బాధితుడు తన బ్యాంక్ వివరాలను వెల్లడించాడు.అప్పుడు అతని అకౌంట్ నుంచి ఏడు లక్షలు కాజేశారు. డబ్బులు తీసుకున్న తర్వాత..ఇక ఎటువంటి అరెస్టులు ఉండవని స్టూడెంట్‌కు నిందితుడు భరోసా ఇచ్చాడు. డిజిటల్ అరెస్టు గురించి ఆన్‌లైన్‌లో తెలుసుకున్న తర్వాత.. ఆ విద్యార్థి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com